# భౌరంపేట ఇసుక బజార్ అమ్మకాల్లో మాయాజాలం








**అధికారుల సహకారం తో చక్రం తిప్పుతున్న కాంట్రాక్టర్లు..**
**ఇసుక బజార్లు ప్రజల కోసమా లేదా కాంట్రాక్టర్లు కోసమా**
**అంధుబాటులో వున్న మీసేవ కేంద్రాలకు కేటాయిస్తే**
**వినియోగదారులకు ఇసుక కోరత వుండదు**
**వినియోగదారులకు మూడు, నాలుగు రెట్లు అధిక ధరకు అమ్మకాలు**
**కమర్షియల్ మార్కెట్లకు తరలుతున్న ఇసుక**
**ప్రజలకు అందుబాటులో ఇసుక బజార్ నుండి తీసుకెళ్లి బయట విక్రయాలు**
**వర్షాలతో వాగులు, నదుల్లో ప్రవాహాలు పెరిగి ఇసుకకు కొరత**
**దీన్ని భారీగా సొమ్ము చేసుకుంటున్న కాంట్రాక్టర్లు**
**32,35 టన్నుల పెద్ద లారీలకే అవకాశం ఇస్తున్న టీజీఎండీసీ యంత్రాంగం**
**తెలంగాణ రాష్ట్రంలో ఇసుక బజార్లు పెట్టి పేదవాడికి తక్కువ ధరలో ఇసుక దుబాటులోకి తేవాలన్న లక్ష్యం ఇసుక 'దారి' తప్పుతోంది.**



**భౌరంపేట:** అటు ప్రభుత్వానికి ఆదాయం రాకుండా..ఇటు జనానికి తక్కువ ధరకు ఇసుక దొరక్కుండా.. కాంట్రాక్టర్లు, దళారీల చేతిలో చిక్కుకుపోతోంది. అన్ లైన్ లో 32,35, టన్నుల ఇసుక బుక్ చేసుకునే అవకశామే వుండడం ట్రాక్టర్ చిన్న టిప్పర్లకు 5,10,20, బుక్ చేసుకోవడానికి అవకాశం లేకపోవడం సాఫ్ట్వేర్ ను హ్యాక్ చేసి తెలివిగా కాంట్రాక్టర్లు, దళారీల చేతిలోకి ఇసుక వెళ్ళి మళ్ళీ వినియోగదారుడు నష్టపోతున్నాడు ఇసుక విక్రయాల్లోని లొసుగులను వారు ఆసరాగా చేసుకుంటే.. అధికారుల కక్కుర్తి అవకతవకలకు తోడవుతోంది. అందులోనూ ప్రస్తుత వానాకాలంలో ఏర్పడిన ఇసుక కొరత అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఇసుకను వినియోగదారులకు అడ్డగోలుగా విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు టీజీఎండీసీ యంత్రాంగం వెంటనే గ్రౌండ్ లెవెల్ లో ఇసుకను ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ లక్ష్యాన్ని గుర్తెరిగి వెంటనే చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజల డిమాండ్

# దేశీయ క్రికెట్ లో సత్తా చాటిన ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థి ఎర్రోజు తక్షిల్.



**కొడిమ్యాల, తెలంగాణ వార్తలు.** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రెండు రోజులు జరుగుతున్న టూడేస్ లీగ్ మ్యాచ్ లో హైదరాబాదులోని మైనా బాద్ వన్ ఛాంపియన్ క్రికెట్ స్టేడియం మొదటి రోజు జరిగిన టూడే లీగ్ మ్యాచ్ లో గౌడ్స్ లేవన్ తరుపున ఆడుతున్న కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఎర్రోజు తక్షిల్ 125 బంతుల్లో 156 సెంచరి పరుగులతో అజేయంగా నాట్ అవుట్ నిలిచాడు. కొడిమ్యాల కాలేజీ యొక్క ప్రతిభను చూపించడం జరిగింది. సెంచరీ చేసిన తక్షిల్ ను ప్రిన్సిపాల్ కె వేణు, ఇంచార్జి ఫిజికల్ డైరెక్టర్ బి. భాస్కర్, అధ్యాపకులు, విద్యార్థులు, అభినందించారు.

# గోపులారం గ్రామంలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు.

**- నిమజ్జనంలో ప్రత్యేక పూజలు జరిపిన గ్రామ మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్.**





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్ పల్లి మండలంలోని గోపులారం గ్రామంలో గ్రామ స్వామీ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతిని మంగళవారం నిమజ్జన ముందు ఆ గ్రామ మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా స్వామి వివేకానంద యూత్ సభ్యులపై, గ్రామ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ పూజా కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ సభ్యులు బన్నీ, ప్రశాంత్, చంద్రయ్య, మానయ్య, యాదయ్య, నరసింహ, నాగేష్, సంజీవ, రాఘవేందర్, సురేందర్, హరిశంకర్, శ్రీకాంత్, సాయికుమార్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కాళేశ్వరం తెలంగాణ మణిహారం.. కాంగ్రెస్ కుట్రలకు బి ఆర్ ఎస్ పార్టీ నిరసన






**ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి,**
**- మేడ్చల్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి..**

**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్**
మేడ్చల్ జిల్లా కాప్రా మండల్ పాలన సక్రమంగా నడిపే సత్తా లేని దద్దమ్మ రేవంత్ రెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు పేరుతో అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ అసెంబ్లీ గౌరవాన్ని దిగజార్చే ప్రతీకార చర్యలకు దిగుతున్నారు.ఈ చర్యలను ఖండిస్తూ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్ఛార్జి రాగిడి లక్ష్మా రెడ్డి, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉప్పల్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు.ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు చేసే ఇలాంటి నీచ రాజకీయ నాటకాలకు ముగింపు పలికి, పాలన మీద దృష్టి పెట్టాలని సూచించారు.ప్రాణాధారమైన కాళేశ్వరం ప్రాజెక్టును అపవాదులకు గురి చేయకుండా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# నాగారం మున్సిపాలిటీ లో వాటర్ కానక్షన్లపై అవగాహన కల్పించినా ఏ ఈ సాయి కిరణ్ గౌడ్, ముప్పు శ్రీనివాస్ రెడ్డి



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్**/మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపల్ పరిధి వి ఎస్ టి మరియు సాయిబాబా కాలనీలలో నాగారం మున్సిపల్ జలమండలి ఏ ఈ సాయి కిరణ్ గౌడ్ తో కలిసి కాలనీలో ఉన్న వాటర్ పైప్లైన్ మరియు వాటర్ కనెక్షన్స్ పై సర్వే బాగంగా పర్యటించారు.నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా ఏఈ సాయికిరణ్ గౌడ్ కాలనీ వాసులకు వాటర్ కనెక్షన్స్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రాజ్ సుఖ్ నగర్ కాలనీ అధ్యక్షులు దాస్, వి ఎస్ టి కాలనీ అధ్యక్షులు మనోహర్, నాగారం 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వేణుగోపాలరావు, మాదిరెడ్డి రాజిరెడ్డి కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

# గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

**- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్**
**- గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణపయ్యకు నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ గణేష్ ని ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. సంగారెడ్డి జిల్లాలోనే నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. నాయి బ్రాహ్మణులకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా నేనుంటానని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి కంది మాజీ జెడ్పిటిసి కొండల్ రెడ్డి మాజీ టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు నాగభూషణం పట్టణ గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్ ప్రధాన కార్యదర్శి శ్రీశైలం కమిటీ సభ్యులు పెంటయ్య, గోపాల్ సంగన్న, రాజు పాండు శేఖర్ కిరణ్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలలో పాల్గొన్నా

**- డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్**



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని సూరారం డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్ లో మరియు వివిధ కాలనీలోని వివిధ కమిటీ వారు ఏర్పాటు చేసిన పలు వినాయకుని పూజ కార్యక్రమంలో కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి " స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించి, అనంతరం నిర్వహించినఅన్నదానంకార్యక్రమంలోపాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు బీఆర్ఎస్ నిరసన





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు నిరసనగా పటాన్చెరువులో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించాయి. ఈ సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ సీఎం కేసీఆర్ను అప్రతిష్ట పాలు చేసేందుకే కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పటాన్చెరువు నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

